# నవ్వులో నగ్నసత్యం

శ్రీ అవసరాల రామకృష్ణారావు

ప్యాసింజరు ఏదో స్టేషనులో దభీమని ఆగింది ఆ ఊపుతో యించుమించు ఖాళీగా ఉన్న ఆ తర్డ్ క్లాస్ కంపార్టుమెంటులో సగంసగం కన్ను మూస్తున్న ప్రయాణీకులు ఒక్కసారి ముందుకిపడి, నిద్ర తేలిపోయి - సర్దుకుని కూర్చుంటున్నారు ఆ చిన్న స్టేషనులో ఓ కాపులమ్మాయి, బియ్యాలు తణికీ చేసే ఆఫీసరూ ఎక్కారు

‘రాత్రిపూట మరీ మోసేస్తున్నారు, వీళ్ల చాతుర్యంమండ! వెధవలు కళ్లముందు నుంచే!’

‘అవును బాబూ మనకళ్లముందు నుంచే!’ మాటకి మాటకలిపి నవ్వుతూ అంది తలుపు పక్క సర్దుకుని కూర్చుంటున్న కాపుపిల్ల ఎంగుకందో దానికే తెలియాలి ఆఫీసరుకి మాత్రం కోపంవచ్చి ‘నో ర్మ యు’ అన్నాడు ఆ పిల్ల ఎడంచేత్తో నోరుమూసుకుని కుడిచేత్తో పమిట సరిచేసుకుని ఒదిగి కూర్చుంది

కాపుపిల్ల నవ్వుకెరటాలు చెవుల్లో హోరెత్తి - అనుభవించబోయే ఆనంద స్మృతులు మేల్కొలిపి, లేచికూర్చున్నాడు వీరరాఘవులు సుపరిచితమైన ఆనవ్వు నవ్వినదెవరో ‘చూద్దామన్నా ఆ చీకటి చాటుల్లో అతనికి సరిగ్గా కనిపించలేదు ఆఫీసరు హూల్ హోల్ మని ఓసారి నలుగురి మీదా ఎగిరి, అందరిసామాన్లూ ఓసారి పరికించి, దిగేలోగా ప్యాసింజరు కదిలింది విసుక్కుంటూ ఓచోటఖాళీ చేసుకు కూర్చున్నాడు

‘ఎన్నో నెలపిల్లా?” తన విషయంకన్న యితరుల విషయంలో ఎక్కువ వివరాలు కనుక్కునే ఒక ముత్తైదువ, కాళ్లదగ్గర కూర్చున్న కాపుపిల్ల నడిగింది ఆపిల్ల జవాబు చెప్పిందా, లేదు అలా అనిఊరుకుందా, అబ్బే - శీతలపవనాలకి పారిజాత పువ్వులు రాలినట్టు కిలకిలానవ్వింది ఈ నవ్వుతే వీరరాఘవులికి ఆపిల్లెవరో తెలిసిపోయింది! తను ఎవరికోసం వెడుతున్నాడో అదే! అతను అనుకోకుండా ‘గౌరీ!’ అన్నాడు ఈ తీయని పిలుపు చెవుల్లో సోకిందో లేదో - గౌరి పరుగుపరుగున వీరరాఘవులు దగ్గరకొచ్చేసింది

‘మావా’ అని అరచి అతనిచేతుల్లో చేతులువేసింది ఆఫీసరుకు సిగ్గేసి అటు తిరిగిపోయాడు వీరరాఘవులు వెలవెలాబోయాడు! ఏమిటది? ఇంతకన్నా అన్యాయముందా? ఈ తొమ్మిది నెలల కడుపేమిటి? ఏమిటి దీనికర్థం? చేతుల్లోంచి గౌరి చేతులు తీసేస్తూ ‘ఏమిటిది గౌరీ?’ అన్నాడు వణుకుతూ అతని కంగారుచూసి గౌరి పకపకా నవ్వింది నిజానికి ఆమె నవ్వుల్లో వెన్నముద్దలు రాలేయి! పాలతరగలు జారేయి! కాని వీరరాఘవులికి ఆనవ్వుల్లో విషబిందువులు ఒలికినట్టూ, సానిటక్కులు ఒలికినట్టూ అయింది ‘తర్వాత చెప్తా మావా’, అంది గౌరిఎదురి బల్లవైపు సంశయంగాచూస్తూ ‘ఛీ-ఏటే తర్వాత సెప్పేది? సేసినపనిసేసి సిగ్గులేక ఏమోహం ఎట్టుకుని నవ్వుతుండావే? నా ముందునుంచి పో గుడిసేటి ముండ’ ఈ మాటలికి గౌరి తొణకలేదు బెణకలేదు హాసనకలువలు విరిసిన ఆమె ముఖతటాకం ఏ విధమయిన మార్పూ చెందలేదు వెళ్లి మామూలు సీటులో కూర్చుంది

‘పై పెచ్చు నవ్వులుకూడాను సిగ్గులేని ముండ - సీ! యీ ఆడోళ్లని నమ్మినంత బుద్ధితక్కువ మరోటి లేదస్’ వీరరాఘవులు కిటిలోంచి అవతలకుమ్మేశాడు

నే నెక్కడికి వెళ్లేది? ఎవరికోసం?’

ఈ ప్రశ్నకి సమాధానంతోచలేదతనికి

* * * *

సిగ్గులేనిముండ సిగ్గుతెరలు చీల్చుకుని యింకా నవ్వుతూనే ఉంది ‘అందరూ హాయిగానే ఉంటారు మాలాంటివాళ్లకే ఎక్కడలేని బాధలూను. పదహారేళ్లయింది కాపురానికొచ్చి ఎన్ని వ్రతాలుచేసినా ఎందరికి మొక్కినా కడుపుకోసినా నలుసు లేదు దానికేం? నవ్వినా నవ్వుతుంది పోకిరీముండ! నా కన్నయిది నోచిననోము లేమిటో!’ అనుకున్నది ఓకోరికలు తీరని కోమలాంగి.

* * * *

‘ఎక్కడ దిగుతావోయ్ నువ్వు?’

అటువైపుతిరిగి అన్యథా ఆలోచిస్తున్న వీరరాఘవులు యీ మాటవిని ఆఫీసరువైపు తిరిగేడు

‘ఒచ్చే టేసినులోనండి’ ఆఫీసరు ఓగడీ ఆగి, ఉండలేక అడిగేశాడు

‘ఆపిల్ల నీ కేమాతుందోయ్?’

‘మా యింటిదే నండి’

‘మరి ఆస్టేషనులో ఎక్కిందేం? నువ్వెక్కడనుంచి ఒస్తున్నావ్?’

‘సామర్లకోటలో ఏదో కంటరేకటరుని తగిలి ఎళ్లేను బాబూ ఎనిమిది మాసాలొద్దీ తిరిగి యీ నాడు ఒస్తున్నాను ఇకదాని ఊసంటారా? రంకుముండ దానికో ఊరేటి బాబూ? ఎక్కడెక్కిందో, ఎక్కడికెళుతూందో!’

‘అదేమిటోయ్ అలా అంటున్నావ్?’

‘ఏమో బాబూ! ఏర్నినమ్మగలం? కట్టుకుని ఆడదాయే యిలా మోసంసేసింది

**Grand concession**
ANY SHAPE SAME PRICE
Each Guaranteed 5 Years.


PRICE Rs 26/- EACH
5 J Sup Chrome 28/- Rolled gold 35/-
15 Jewels Chrome 35/- Rolled gold 45/
13" Size round 17/- Centre second 20/-
Pocket Watch 12/- Superior 14/-
MODEL PEN SUPPLIERS
POST BOX NO. 6772 CALCUTTA-7

నే ఒచ్చేసరికి సూశారా? కడుపాయిదీనీ - ఏంసెప్పేదిదొరా! కలికాల మాత్యం!"

*    *    *    *

రైలాగింది వీర్రాఘవులు దిగిపోయాడు

'ఎదవనాయాల - పోతే పోయింది సీ! ఇంకేరివిూదా బ్రమఉంచకూడు ఛస్ పాతేపోనీ ఎదానిమీద వదలొచ్చేయూంచి పోకుంది ఎగకొడుక్కోవాలి' అతను యింటివైపు నడవసాగేడు

'ఓ ఏహొహోయ్ ఆగోస్ ఆగకూడదనుకున్నా ఆమె నవ్వులు అతనికాళ్లకు బందాలేశాయి

"ఆగంటే - ఏటా పరుగూ? గౌరి ఆయాసపడుతూవచ్చి

'ఎంతెర్రోడివిరా మావా! అని అతన్ని చూసి నవ్వడం మొదలెట్టింది ఆనల్లని పెదవులలో ఆ తెల్లనిపళ్లు పియానో మెట్లని జ్ఞప్తికి తెస్తున్నాయి ఆనవ్వుచూస్తే వీర్రాఘవులికి ఒళ్లుమండు కొచ్చింది 'పావ్ మని ఓ లెంపకాయ కొడదామా అని ఎంచింది లేకపోతే ఏమిటది? తన్ని ఏడిపిస్తూ ఏమిటా వెర్రినవ్వులు?

'నీ అంత బుదితక్కువోడు మరోడు లేడుగంట్రా! అంతల్లోకే అలిగేశావు నీ గౌరిగుణం నీకు తెలత్రా?

'ఇంకా నీగుణం తెలిసేదేమిటే?

'ఏటా? ఏటా? అతణికి సచ్చినోడు వాడిజమ్మడి - ఎదురుగుండా కనపడుతున్నదే సెప్పినా తెలుసుకోలేని చవటగోడు - ఉండిమట్టి సెప్పలేక పోయాను గాని సరేగాని ఒరే మావా నీ కెలాంటి కొడుకు గావాల్రా?

వీర్రాఘవులికి అసలే ఒళ్లు మండి పోతోంది

'సెప్తానా? సీత్చెయ్యనా? అన్నాడు ఉఱుముతూ

'అబ్బోసి - అబ్బోసి అంత పాటు డివే? నీకు కడుపునిండా తిండెట్టే కొడుకు నివ్వనా? ఇరా రెండుకళ్లా పెట్టుకు సూడు' గౌరి కడుపులోంచి తొమ్మిది నెలల శిసువూ, నొప్పుల్లేకుండా, ఏడుపు లేకుండా చిన్న బియ్యంబస్తా రూపంలో గౌరిచేతులో బయటకొచ్చేడు వీర్రాఘవులు అనిమిషుడైపోయాడు

'మరేటి సేసేదిరా? నువ్వేపొప్ప ఎలా తెచ్చినా పట్టేసుకుంటున్నారొయి! కడుపులో కట్టేసుకున్నాను నన్నేపడేం సెయ్యగలడూ? ఆడదాన్ని! రాక రాక మవొస్తున్నావాయే నీకేకెట్టనురా! ఆకలి కూడ!' అని గౌరి చాకా్కలేని వీర్రాఘవులి పొట్టమీద వేలుతో పొడిచింది

'పోవోస్ పెంకినాయాల అని ఆబుద్ది తక్కువోడు ఆ ఎగులేని ముండని చేతులతో ఎత్తేసి గట్టిగా ముద్దెట్టుకున్నాడు!

★

